# "కన్నె పాటలు"

- శ్రీ రాయప్రోలు సుబ్బారావు

## కోలాటము

కోలాట మాడుదాము - గోపీ గోపకులు పోలె
కోలాట మాడుదాము.

పట్టుకుచ్చుల పసిమి తోరముల
మంచి గంధపు కొమ్మ కోలలు
తళుకుల మువ్వలు కులుకుచు మ్రోయగ
కోలాట మాడుదాము.

చలుదులు పాటలు రువ్వుకొనుచు
గుసగుసలాటల పాడుకొనుచు
నవ్వుల మాటల గువ్వకోలుకొని
కోలాట మాడుదాము.

కొమ్మలు కొమ్మలు చిమ్మన మాదిరి
తీగెలు తీగెల లాగిన భంగిని
వలపట దాపట వంగుచు లేచుచు
కోలాట మాడుదాము.

గువ్వలభంగిని గుంపులుకూడీ
చిలుకల చెలువున చెల్లాచెదరై
ఎగురుచు వ్రాలుచు ఈవల నావల

కోలాటమాడుదామూ.

గిరగిర తిరిగీ బిరబిర నరిగీ
బంతులుగట్టీ బారులు తీరీ
వంపుగ నిలిచి వాటము లేర్పడ

కోలాటమాడుదామూ.

అచ్చురలాడే అతివిభ్రమములు
అంచలు నడిచే అలసభంగిమలు
కలిసీ కలియక మెలసీ మెలయక

కోలాటమాడుదామూ.

శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారు "కన్నె పాటలు" అని ఒక అద్భుతమయిన గేయ రచన చేసారు. అందులోని పాటలు ఒకటొకటిగా మీ ముందుకు తీసుకుని రావాలి అని ఈ చిరు ప్రయత్నం.

ఎక్కడయినా తప్పులు ఉంటే సరిదిద్దమని కోరుతూ, ఈ పాటలు ఇక్కడ ప్రచురించటానికి అభ్యంతరాలు ఉన్నచో తప్పక తెలియచెయ్యమని విన్నపము. ఇలా ప్రచురించటం వల్ల కలిగిన అసౌకర్యానికి క్షమాపణలతో ఈ ప్రతి ఇక్కడి నుంచి తొలగించబడుతుంది అని విన్నవించుకుంటున్నాను.

పీటి కాపీ రైటు సంగతి నాకు తెలియదు, కానీ మన తెలుగు వారందరికీ, అడుగడుగునా అద్భుతమయిన రచనా సౌందర్యం ఉట్టిపడుతూన్న ఈ అచ్చ తెనుగు పాటలు చేరువ అవ్వాలి అనే ఉద్దేశ్యంతో మొదలుపెట్టిన ఈ చిరు ప్రయత్నానికి మీ వంటి సహృదయుల నుంచి సహకారం ఉంటుంది అని ఆశిస్తూ

భవదీయుడు

వంశీ

Keywords: SrI rAyaprOlu subbarAo gAri rachanalu, rAyaprOlu subba rAo, telugu lO kanne pATalu, telugu lO pATalu, kOlATamu, kOlATam, paTTu kucculu, manchi gandhamu, vibhramamu, guvvalu, tOramu, teegalu, teegelu, hamsalu, ancalu, melayaka, gira gira bira bira